తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
సోమవారం, ఫిబ్రవరి 9, 2026 | సంపుటి-2 సంచిక-51 పేజీలు-16
The Largest Readers Local Digital Daily


కార్మిక వ్యతిరేక
## చట్టాలను తిప్పికొట్టండి

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

13







# పోరులో గెలుపు ఎవరిదో..?

- ఓటర్లు ఎవ్వరికి పట్టం కడతారో మద్యం, డబ్బు ఎవరిని మారుస్తుందో
- న్యాయంగా ఓటు హక్కు వినియోగించుకునేది ఎంతమంది
- భార్యల కోసం భర్తల ఆరాటం

ఈ మున్సిపాలిటీ ఎన్నికలకు జరుగుతున్న ప్రజా పోరాటంలో గెలుపు ఎవరిది అన్న విషయం ప్రశ్నార్థకంగా మారింది. పారిశ్రామిక వాడ ప్రాంత మైన గుమ్మడిదలలో ఓటరు నాడి పట్టడం ప్రశ్నార్థకంగా మారింది. ఈ రోజు ఇచ్చిన హామీ రేపు నమ్మలేని పరిస్థితిగా ఉన్నది. ఓటరు ఓటు హక్కు వినియోగించుకునే సమయం వరకు ఎవరికీ ఓటు ఎస్తాడో తెలియని పరిస్థితి ఎదురయ్యింది. దానికి కారణం మద్యం డబ్బు. ప్రస్తుతం గుమ్మడిదల మున్సిపాలిటీలోని గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్న గూడెం, దొమడుగు, అన్నారం గ్రామాలు కలుపుకొని 22 వార్డులలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మభ్య పెట్టడానికి మద్యం డబ్బు ఏరులై పారుతుంది. ఓటరు ఓటు హక్కు ఎవరికి వినియోగించుకోవాలో తెలియని పరిస్థితి ఎదురైతుంది. తన ఓటు హక్కును సహజంగా ఎవరికి వినియోగించాలా అన్న ప్రశ్నను తానే వేసుకునే పరిస్థితి ఎదురైంది.

గుమ్మడిదల రూరల్ (సిరి న్యూస్)

వివరాలు 11లో



16

## బీజేపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు
## పటిష్ట బందోబస్తు

- గొడవలకు పాల్పడితే నాన్ బెలబుల్ కేసులు నమోదు చేస్తాం
- ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు

14

అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా
## సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

- సదాశివపేట ఓటర్లతో హరీశ్‌రావు
- కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు
- మోసాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి :
- కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గుర్తుచేసిన హరీశ్‌రావు



మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా?" అంటూ ప్రజలను ప్రశ్నించారు. రెండున్నరేళ్ల పాలనలో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి, భర్తకు డబుల్ టికెట్ ఇచ్చినట్టుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రూ.4 వేల పెన్షన్లు ఇవ్వలేదని, ఒక్కొక్కరికీ రూ.52 వేల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. "అవ్వా తాతలు మీకు రావాల్సిన బకాయి రూ.52 వేలు అడగండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

సదాశివపేట, (సిరి న్యూస్)

12



# రామాయంపేట 5వ వార్డులో అభివృద్ధే లక్ష్యం

- ప్రచారంలో బ్రహ్మాండమైన ప్రజాధరణ కనిపిస్తుంది
- బీఆర్ఎస్ కార్యాచరణతో ముందుకు సాగుతోంది..
- అభివృద్ధి చేసి చూపిస్తాం.. కౌన్సిలర్ గా గెలిపించండి...
- ఒక సంవత్సరం లోపు హామీలను ప్రారంభించకపోతే రాజీనామా చేస్తా
- 5వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి చౌదరి చరిత

**రామాయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డును సంపూర్ణ అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి (బీఆర్ ఎస్) అభ్యర్థులు ప్రజల ముందుకు వచ్చారు. వార్డు ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడాలన్న స్పష్టమైన దిశతో, ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి ఆలోచనలను పార్టీ వెల్లడిస్తోంది. మున్సిపల్ ఎన్నికల్లో రామాయంపేట 5వ వార్డు నుండి విద్యావేత్త, అందరితో కలుపుకొని పోయే మనస్తత్వం ఉన్న చౌదరి చరిత బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేస్తున్నారు. కాగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడి గా ఉండి ఇటీవల టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న చౌదరి సుప్రభాతారావు కుమార్తె. చౌదరి చరిత రోజురోజుకు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఆమె ప్రతిరోజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తన తండ్రి చేసిన అభివృద్ధి పనులను వివరిస్తున్నారు.. వార్డు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య0 వంటి ప్రాథమిక సదుపాయాలు ప్రధాన లక్ష్యంగా పనిచేస్తాన ని ఆమె హామీ ఇచ్చారు... “ మీ సమస్యలే మా బాధ్యత... మీ వార్డు అభివృద్ధే మా సంకల్పం” అనే నినాదంతో ఇంటింటి ప్రచారం కొనసాగిస్తూ, 5వ వార్డు ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న మౌలిక సదుపాయాల సమస్యలు, రోజువారీ అవసరాలు, భవిష్యత్తు అవసరాలను దగ్గరగా తెలుసుకుంటూ, వాటికి దీర్ఘకాలిక పరిష్కారాలు అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో



చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజల్లో నమ్మకాన్ని కలిగించే పెంచిన నేపథ్యంలో, అదే విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా వార్డు స్థాయిలో ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు టీఆర్ఎస్ పార్టీ నాయకుడు చౌదరి సుప్రభాత రావు పేర్కొన్నారు. అభివృద్ధి అనేది మాటలకే పరిమితం కాకుండా, ప్రతి ఇంటికి కనిపించేలా ఉండాలన్నదే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల అవసరాలు - పాలకుల బాధ్యతగా భావిస్తూ, ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని రూపొందించిన కార్యాచరణను దశల వారీగా అమలు చేస్తామని తెలిపారు. ఈ నేపథ్యంలో 5వ వార్డు సమగ్ర అభివృద్ధికి సంబంధించి పలు కీలక అంశాలపై స్పష్టమైన హామీలను బీఆర్ ఎస్ ప్రకటించింది.

### 5వ వారు అభివృదికి బీఆర్ఎస్ హామీలు.. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్

5వ వార్డులోని కాలనీలకు శుద్ధి చేసిన త్రాగునీరు అందించేందుకు ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. దీని ద్వారా త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.

### సి.సి. రోడ్లు & డ్రైనేజీ వ్యవస్థ....

5వ వార్డులోని అన్ని ప్రధాన వీధులు, అంతర్గత రహదారుల్లో సి.సి. రోడ్లు నిర్మించి, వాటితో పాటు పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. వర్షకాలంలో ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పనులు చేపడతామని చెప్పారు.

### ప్రజల భద్రతకు సి.సి. కెమెరాలు

వార్డులో అవసరమైన ప్రాంతాల్లో భద్రత పర్యవేక్షించేందుకు సి.సి. కెమెరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. నీటి వృథా, అక్రమ వినియోగాన్ని అరికట్టి ప్రతి ఇంటికీ సమానంగా నీరు అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### 100% చెత్త సేకరణ





వార్డులో రోజువారీ 100 శాతం చెత్త సేకరణ అమలు చేసి, పరిశుభ్రమైన వాతావరణం కల్పిస్తామని హామీ ఇచ్చారు. శానిటేషన్ పనులను మరింత బలోపేతం చేస్తామని తెలిపారు.

### వర్షకాల సమస్యలకు శాశ్వత పరిష్కారం

వర్షాకాలంలో వాటర్ లాగింగ్ సమస్యలు రాకుండా డ్రైనేజీ అభివృద్ధి చేయడంతో పాటు, వరద ముప్పు నుంచి 5వ వార్డును రక్షించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

### ప్రజా దర్బార్

వార్డు ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు నెలకు ఒకసారి ప్రజా దర్బార్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలతో ప్రత్యక్ష సంభాషణ ద్వారానే సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని అన్నారు.

### వీధి దీపాలు

5వ వార్డులోని ప్రతి వీధిలో కొత్త వీధి దీపాలు ఏర్పాటు చేసి, పనిచేయని లైట్లను వెంటనే మరమ్మత్తులు చేస్తామని కౌన్సిలర్ అభ్యర్థి చౌదరి చరిత్ హామీ ఇచ్చారు.

### రేషన్ కార్డుల సమస్యల పరిష్కారం

5వ వార్డులో పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు, సవరణలు, తొలగింపుల సమస్యలను గుర్తించి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

### పెన్షన్ల అమలుపై ప్రత్యేక దృష్టి

వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు సంబంధించిన పెన్షన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన వారెవరూ పెన్షన్ నుంచి తప్పిపోకుండా చూసుకుంటామని స్పష్టం చేశారు. ప్రకటించిన అన్ని హామీలను ఒక సంవత్సరంలోపు అమలు ప్రారంభించకపోతే, 5వ వార్డు ప్రజల ముందు బాధ్యత వహిస్తూ కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బీఆర్ ఎస్ అభ్యర్థి చౌదరి చరిత స్పష్టం చేశారు. ఇది మాటలకే పరిమితం కాని, చర్యలతో నిరూపించే రాజకీయానికి నిదర్శనం అని సుప్రభాత రావు పేర్కొన్నారు.




# 12వ వార్డులో కారు ప్రచార జోరు



**తూప్రాన్ ఫిబ్రవరి 08 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని బొంది అరుణ వెంకట్ గౌడ్ ఆదివారం రోజు మహిళలతో కలిసి ప్రచారం నిర్వహించారు 12వ వార్డు పరిధిలో ఉన్న ప్రతి గడప గడప తిరుగుతూ తనకున్న రాజకీయ అనుభవాలతో గతంలో 11వ వార్డు కౌన్సిలర్ గా గెలిచి వార్డును అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్లాలని మళ్లీ 12వ వార్డులో అవకాశం రావడంతో మీ ముందుకు వచ్చానని మీ ఆదర అభిమానాలతో ఆశీర్వదించి మీ బొంది అరుణ వెంకట్ గౌడ్ ను కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రతి ఒక్కరితో అనురాగ ఆప్యాయతలతో ఆధార అభిమానులతో పలకరిస్త ఈ ఎన్నికలలో గెలిపించి ఆశీర్వదించమని 12 వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని ప్రస్తుతం ఉన్నటువంటి సమస్యలను సీసీ రోడ్లు డ్రైనేజీ విద్యుత్ సరఫరా కాలనీలలో సమస్యలు లేకుండా అభివృద్దే ధ్యేయంగా ముందుకు వచ్చానని ప్రజలకు తెలిపారు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని మీ బొంది అరుణ వెంకట్ గౌడ్ ను గెలిపించాలని కోరారు బాధ్యతలు తీసుకున్న నాటినుండి పనులు ప్రారంభిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు మీ అమూల్యమైన ఓట్లు వేసి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు బిఆర్ఎస్ పార్టీ నుండి అనేక మైనటువంటి నిధులు ఉన్న అభివృద్ధి ఎందుకు జరగలేదు నాయకులు నిర్లక్ష్యం ఎందుకు వహించారు తూప్రాన్ పట్టణంలో ఉండి కూడా ఇక్కడ ఇంతటి దౌర్భాగ్య మైన పరిస్థితి నెలకొన్నది కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉండి కూడా ఒక్క పని చేయకపోగా ఇప్పుడు ఓట్ల కోసం తూతూ మంత్రంగా అతికి అతుక్కని రోడ్డు వేయడానికి ప్రయత్నిస్తున్నారు ఇప్పుడైనా ఓటర్ మహాశయులు బిఆర్ఎస్ పార్టీని ఆదరించి కారు గుర్తుకు ఓటేసి మీ బొంది అరుణ వెంకట్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అభివృద్ధి లక్ష్యంగా నాయకత్వం వహిస్తానని ప్రజలను కోరారు కార్యక్రమంలో మహిళలు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు





# జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలపై బీఆర్‌ఎస్ జండా ఎగుర వేస్తాం

- **కాంగ్రెస్ ప్రభుత్వం ను ప్రజలు నిలదీయాలి**
- **రామాయంపేటలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి ఎన్నికల ప్రచారం**

**రామాయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలో ఉన్న తూప్రాన్, రామాయంపేట, మెదక్ ,నర్సాపూర్ మున్సిపాలిటీలపై బిఆర్ఎస్ జెండా ఎగర వేస్తామని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం రామా యంపేటలో 9 వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బసన్నపల్లి. మల్లేశంకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీ బలప రిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారని తెలిపారు. జిల్లాలో ఉన్న నాలుగు మున్సిపాలిటీలు తమకు దక్కుతాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు మాయమాటలు చెప్పి, సాధ్యం కానీ హామీ లు ఇచ్చి, వాటిని అమలు చేయడం లేదని ఆమె దుయ్యబట్టారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతనే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని సూచించారు. మెదక్ నియోజక వర్గంలో ప్రస్తుత ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేసిన అభివృద్ధి పనులు ఏమంటూ లేవని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి తప్ప ,కొత్తగా ఏమీ లేవన్నారు. ప్రజలు అన్నీ చూస్తున్నారని, సరైన సమయంలో కాంగ్రెస్ పార్టీకి సరైన విధంగా బుద్ధి చెప్తారని హెచ్చరించారు. 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి బసన్నపల్లి మల్లేశంకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. మల్లేశం గతంలో ఓడిపోయిన, 5 ఏళ్ల పాటు వేరే పార్టీలోకి కన్నెత్తి చూడలేదని మంచి మనిషి కాబట్టి పార్టీ టికెట్ ఇచ్చిందని తెలిపారు.. ప్రచారంలో పార్టీ నాయకులు ఉమామహేశ్వర్, సుభాష్, మాజీ ఎంపీపీ, 12 వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి పుట్టి విజయలక్ష్మి యాదగిరి, బసన్న పల్లి రాజు తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# 6వ వార్డులో సమత కాశిరెడ్డి
# ఇంటింటి ప్రచారం జోరు




**తూప్రాన్ ఫిబ్రవరి 08 సిరి న్యూస్** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం రోజు బిఆర్ఎస్ పార్టీ బలప రిచిన తూప్రాన్ పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కొక్కొండ సమత కాశిరెడ్డి మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు వార్డు పరిధిలో ఉన్న ప్రతి ఇంటింటికి తిరుగుతూ అమ్మలతో అక్కలతో అన్న తమ్ముళ్లతో ఆధార అభిమా నులతో ఆప్యాయంగా పలకరిస్త ఈ ఎన్నికలలో గెలిపించి ఆశీర్వదించమని 6వ వార్డు అభివృద్ధికి అందరం ఒకటై సీసీ రోడ్లు డ్రైనేజీ విద్యుత్ దీపాలు కాలనీలలో రోడ్ల సమస్యలు లేకుండా అభివృద్దే ప్రధాన ఆశయమని ఆమె తెలిపారు కారు గుర్తుకు ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని మీ కొక్కొండ సమతా కాశిరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు గడిచిపోయిన రోజుల్లో అధికార పార్టీ పదవిలో ఉండి ఎలాంటి పనులు చెయ్యకపోగా హడావిడిగా జానెడు మూరెడు సిసి రోడ్డు వేసి ఓట్లు అడ గడానికి వస్తున్నారు చిన్నపాటి పని కోసం వెళితే ఎంతగా అవమానపరిచారో 6 వ వార్డు ప్రజలు గుర్తుంచుకొని కారు గుర్తుకు ఓటేసి మీ కొక్కొండ సమత కాశి రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని ప్రచార నిర్వహించారు ప్రచార కార్యక్రమంలో మహిళలు నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రచారం నిర్వహిస్తున్నారు







# తూప్రాన్ 1వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి
# మైనార్టీ మత పెద్దలతో మద్దతు

- 1 వ వార్డు కౌన్సిలర్ తూప్రాన్ మాజీ చైర్మన్ రవీందర్ గౌడ్ సతీమణి బొంది రజిని కి
- మద్దతుగా భారీ ప్రచారం నిర్వహిస్తున్న మైనార్టీ మత పెద్దలు నాయకులు కార్యకర్తలు భారీ ప్రచారం
- బి ఆర్ ఎస్ పార్టీ వచ్చాకనే మైనార్టీలకు మర్యాద పెరిగింది
- ఏ ప్రభుత్వం ఈయని నిధులు బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చాయి
- అన్ని వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలు పొందారు
- కారు గుర్తు పే ఓటు దాల్కే జితానా హై
- 1 వ వార్డులో కారు దే జోరు

తూప్రాన్ ఫిబ్రవరి 08 సిరి న్యూస్ తూప్రాన్ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఆదివారం రోజు 1వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిని బొంది రజిని రవీందర్ గౌడ్ ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను తీర్చడమే ఆమె లక్ష్యంగా 1వ వార్డులో అభివృద్ధికి బాటలు వేస్తోంది రాజకీయాలకు మా కుటుంబం కొత్త ఏమీ కాదు మనసుల ప్రేమానురాగాలను గెలవడమే మా లక్ష్యం మా శక్తి ఆమె నడవడికలో స్పష్టంగా కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది ముఖ్యంగా మహిళల సాధక బాధకాలు అర్థం చేసుకుంటూ వారి మనసులను తాకుతూ ఆమె నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో ప్రజలతో అనుబంధం ఆత్మీయత 1 వ వార్డులో ఇంటింటి ప్రచారం తిరుగుతూ మహిళలు చేస్తున్నటువంటి పనుల వారి కష్టసుఖాల గురించి అడిగి తెలుసుకుని వృద్ధాప్య పింఛన్లు వితంతు పింఛన్లు విషయాలను తెలుసుకుంటూ ప్రజలతో తమ్మింటి బిడ్డగా ప్రేమాభిమానాలతో మీ ఆడబిడ్డను ఆశీర్వదించండి మన వార్డును అభివృద్ధి చేస్తా అధికారం కాదు సేవే లక్ష్యంగా ఎంచుకున్న నీటి సమస్యలు డ్రైనేజీ రోడ్ల వంటి సమస్యలను ప్రధానాంశంగా పరిష్కరించడానికి ప్రజల సమస్యలు నా సమస్యలే ఎల్లవేళలా మీతోనే ఉంటాం అంటూ ధైర్యాన్ని నింపుతున్నారు ఆమె రాజకీయాల్లోకి రావడం అధికారం కోసం కాదు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కష్టసుఖాలలో తోడుగా ఉంటానని మీ ఆడబిడ్డ గా బి ఆర్ ఎస్ పార్టీ నుండి 1వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని గా బొంది రజిని రవీందర్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.










# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటా

- ఇచ్చిన హామీలు తప్పక అమలు చేస్తా
- మీ ఇంటి బిడ్డగా ఆదరించి, ఆశీర్వదించండి
- ఐదవ వార్డు బిజెపి అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా





**రామాయంపేట, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్ )** రామాయంపేట మున్సిపల్ పట్టణములనీ ఐదవ వార్డు అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, వార్డు ప్రజలకు ఇస్తున్న హామీలను తప్పక అమలు చేస్తానని ఆ వార్డు బిజెపి అభ్యర్థి పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఆదివారం నాడు వార్డు పరిధిలో ఉన్న కాలనీలకు వెళ్లి అందరిని పేరుపేరునా పలకరిస్తూ, తనకు ఓటిసి గెలిపిస్తే ఐదేళ్లపాటు అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. అంతే కాకుండా అంతేకాకుండా ఐదవ వార్డు ఆదర్శవంతమైన వార్డ్ గా తీర్చి దిద్దడానికి కృషి చేస్తానని, అందుకు వీరందరి సహాయ సహకారాలు అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి నందిగామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ,బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల చింతల శేఖర్, పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ రాజ్ ,అక్కన్నపేట సర్పంచ్ బక్కయగారి యాదగిరి,వెలముల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు వెలముల సిద్దరములు, దయానంద రెడ్డి, మార్కు దోమకొండ రాములు మరియు,వైశ్య సంఘం,నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు..





# ఎల్లవేళలా అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి




- వార్డు సమస్యల పై కౌన్సిల్ లో గళం విప్పుతా
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి
- పుట్టి విజయలక్ష్మి యాదగిరి

**రామాయంపేట,(ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి ని ఆశీర్వదించి గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ అన్నారు. ఆదివారం రామాయంపేట పట్టణంలోని 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి పుట్టి విజయలక్ష్మి యాదగిరి ఎన్నికల ప్రచారంలో పాల్గొని, ఇంటింటికి తిరుగుతూ టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. 420 హామీలను ఇస్తూ, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో బిఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే తనకు ఒక్క అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఓటర్లను పుట్టి విజయలక్ష్మి యాదగిరి అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ మోసాలకు ప్రజలకు బుద్ధి చెప్పాలనీ సూచించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలి వదిలేసిందన్నారు. 6 గ్యాలరీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆమె అన్నారు.





# హస్తానికి ఓటెయ్యండి.. అభ్యర్థులను గెలిపించండి


- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం
- కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వండి అభివృద్ధి మా బాధ్యత
- 12వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి సంగీతఆంజనేయులు
- సంగీత కు మద్దతుగా కాటా సుధా ఇంటింటి ప్రచారం




**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 8( సిరి న్యూస్):** గుమ్మదల మున్సిపాలిటీ ఎన్నికలలో తనకు వార్డు ప్రజలు ఆశీర్వదించి కౌన్సిలర్గా గెలిపించాలని 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు ఓటరును ఇంటింటికి తిరుగుతూ ఆదివారం కోరినారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్నికల్లో పోటీ చేస్తున్న తమకు ప్రజల మద్దతు నిలవాలని కోరుతున్నారు. ఎన్నికలలో ప్రతిరోజు వార్డులలో ముమ్మరంగా ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను కలుస్తూ చేయి గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. కౌన్సిలర్ గా గెలిపిస్తే కాలనీలో నెలకొన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తారని తెలిపారు.

## వార్డులో ఇంటింటి ప్రచారం చేసిన జిల్లా మహిళా అధ్యక్షురాలు : కాట సుధా శ్రీనివాస్ గౌడ్

12 వ వార్డులో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి ఇంటింటి ప్రచారంలో ప్రజలకు వివరిస్తున్నామని రానున్న రోజులలో మరింత అభివృద్ధి కోసం మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లను మంజూరు చేస్తామని కాలనీ సమస్యలను పరిష్కరించేందుకు ముందుంటానని తెలిపారు. ఈనెల 11వ తేదీన జరిగే ఎన్నికలలో అమూల్యమైన ఓటు చేతి గుర్తుకు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు నర్సింగారావ్, ఆకుల ఆంజనేయులు, నరేందర్ రెడ్డి, దాచారం సాయి, ప్రవీణ్, బాల్ రాజ్, మల్లేష్, మహేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.







# రామాయంపేటలో కదం తొక్కిన వైశ్యులు.. ఇంటింటి ప్రచారం



- **10వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తాకు ఆర్యవైశ్య సంఘం మద్దతు**
- **వార్డు అభివృద్ధికి సంపూర్ణంగా కృషి చేస్తా.. శ్రీవాణి అశోక్**

**రామాయంపేట, ఫిబ్రవరి 8( సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీవాణి అశోక్ గుప్తాకు ఆర్య వైశ్య మహాసభ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. అభివృద్ధి, ప్రజా సేవే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న శ్రీవాణికి వైశ్యుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఈ సందర్భంగా వైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవాణి అశోక్ గుప్తాకు మద్దతుగా కదం తొక్కారు. వార్డులో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. గత పాలనలో నిర్లక్ష్యానికి గురైన సమస్యలను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిష్కరిస్తామని వారు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న శ్రీవాణి అశోక్ గుప్తా మాట్లాడుతూ, “నన్ను గెలిపిస్తే వచ్చే ఐదు సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిమగ్నమై పనిచేస్తాను. వార్డును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లడమే నా లక్ష్యం” అని హామీ ఇచ్చారు. ఆర్య వైశ్య మహాసభ నాయకులు మాట్లాడుతూ, శ్రీవాణి అశోక్ గుప్తా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకురాలిగా, సమస్యలపై స్పష్టమైన అవగాహన కలిగిన అభ్యర్థిగా గుర్తింపు పొందారని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు. ప్రజల ఆశీర్వాదాలు, మద్దతుతో శ్రీవాణి అశోక్ గుప్తా గెలుపు దిశగా అడుగులు వేస్తూ, 10వ వార్డును అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఇంచార్జి సిద్ధ రాములు, లింగం గౌడ్, యాద నాగరాజు పాల్గొన్నారు.










# పోరులో గెలుపు ఎవరిదో?

- **ఓటర్లు ఎవ్వరికి పట్టం కడతారో మద్యం, డబ్బు ఎవరిని మారుస్తుందో**
- **న్యాయంగా ఓటు హక్కు విని యోగించుకునేది ఎంతమంది**
- **భార్యల కోసం భర్తల ఆరాటం**

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్):** ఈ మున్సిపాలిటీ ఎన్నికలకు జరుగుతున్న ప్రజా పోరాటంలో గెలుపు ఎవరిది అన్న విషయం ప్రశ్నార్ధకంగా మారింది. పారిశ్రామిక వాడ ప్రాంత మైన గుమ్మడిదలలో ఓటరు నాడి పట్టడం ప్రశ్నార్ధకంగా మారింది. ఈ రోజు ఇచ్చిన హామీ రేపు నమ్మలేని పరిస్థితిగా ఉన్నది. ఓటరు ఓటు హక్కు విని యోగించుకునే సమయం వరకు ఎవరికీ ఓటు ఎస్తాడో తెలియని పరిస్థితి ఎదురయ్యింది. దానికి కారణం మద్యం డబ్బు. ప్రస్తుతం గుమ్మడిదల మున్సి పాలిటీలోని గుమ్మడిదల, బొంతపల్లి, వీరన్న గూడెం, దొమడుగు, అన్నారం గ్రామాలు కలుపుకొని 22 వార్డులలో జరుగుతున్న ఎన్నికల నేపథ్యంలో ఓటర్లను మభ్య పెట్టడానికి మద్యం డబ్బు ఏరులై పారుతుంది. ఓటరు ఓటు హక్కు ఎవరికి వినియోగిం చుకోవాలో తెలియని పరిస్థితి ఎదురైతుంది. తన ఓటు హక్కును సహజంగా ఎవరికి వినియోగించాలా అన్న ప్రశ్నను తానే వేసుకునే పరిస్థితి ఎదురైంది. పారిశ్రామిక వాడ ప్రాంతం కావడంతో పోటాపోటీన అభ్యర్ధులు ప్రచారాలను సాగిస్తున్నారు. తమ ఓటును తనకు వేయాలంటే ఓటర్లను ఏదో ఒక రకంగా మచ్చిక చేసుకుంటున్నారు. ప్రచార సమయం దగ్గర పడటంతో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. దానికి తోడు ఓటర్లు మచ్చిక చేసుకునే ప్రయత్నంలో మద్యం డబ్బును సైతం ఎంత అనేది లెక్కచేయకుండా పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. పంపిణీ చేయడం సైతం జరుగుతుంది. తాను ఏ విధంగానైనా నూతన మున్సిపాలిటీలో వార్డ్ కౌన్సిలర్ గా సీటు దక్కించుకోవాలనే ప్రయత్నంలో ఓటర్ ను ఏ మేరకైనా తన వైపు తిప్పుకునే ప్రయత్నంలో అభ్యర్ధులు తమ పాచికలను వాడుతున్నారు. ఈ విషయంలో ఓటరు ఎవరికి తమ ఓటు హక్కును విని యోగించాలో తెలియని అయోమయంలో పడ్డారు. వార్డులలో ఏదైనా సమస్య వచ్చిన చిన్న చిన్న ఫంక్షన్లు ఉన్న పోటీ చేసే అభ్యర్ధులు వారికి తగిన ఆర్ధిక సహాయాలను అందించి ప్రచారంలో నిమగ్నం అవుతున్నారు.

## భార్యల గెలుపు కోసం భర్తల ఆరాటం

గుమ్మడిదల మున్సిపాలిటీలో 22 వార్డు కౌన్సిలర్ లకు గాను 11 వార్డులలో మహిళలకు రిజర్వేషన్ రావడంతో మహిళా అభ్యర్ధులు రంగంలో ఉన్నారు. పోటీ చేయాలని అనుకున్న అభ్యర్ధులకు అనుకూలిం చకపోవడంతో తమ భార్యలను రంగంలోకి దించి పోటీలో నిలబెట్టారు. భార్యల గెలుపు కోసం నిత్యం ఉదయం నుండి రాత్రి వరకు ఆరాటానికి అంతులేకుండా పోయింది. మహిళలు కౌన్సిలర్ గా గెలిచినప్పటికీ పెద్దనమంతా భర్తలదే ఉంటుంది కాబట్టి గెలిపించుకోవాలనే ఆరాటం ఓటర్లను ఓటు హక్కు అడగడంలో కనిపిస్తుంది.

## గతంలో పోటీ చేసిన అభ్యర్ధులే ఎక్కువ

గుమ్మడిదల మున్సిపాలిటీలోని 22 వార్డులకు జరుగుతున్న ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్ధులలో ఎక్కువ మంది గతంలో ప్రజా ప్రతినిధులుగా పోటీ చేసిన అభ్యర్ధులే ఎక్కువగా ఉన్నారు. కొత్తవారికి అవకాశాలు ఇవ్వకుండా గతంలో ప్రజాప్రతినిధిగా పనిచేయమని అదే అనుభవంతో గెలుపొందుతామని ధీమాతో వార్డులలోని టికెట్ల కోసం భారీ స్థాయిలో పైరవీలు చేసి బి ఫాం తెచ్చుకున్న సంఘటనలు ఉన్నా యని చెప్పవచ్చు. చాలా రోజులుగా పార్టీ జండా పట్టుకుని పనిచేస్తున్న అవకాశాలు దక్కలేకపోయా యని చాలామంది నిరాశతో ఉన్నారు. డబ్బు పలుకు బడి ఉన్న వారికి మాత్రమే అవకాశాలు దక్కాయని పలువురు నుండి వాదనలు వినిపిస్తున్నాయి.



# అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా

- సదాశివపేట ఓటర్లతో హరీశ్‌రావు
- కాంగ్రెస్ పాలనపై ఘాటు విమర్శలు
- కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి గుర్తుచేసిన హరీశ్‌రావు



**సదాశివపేట 08 ఫిబ్రవరి (సిరి న్యూస్):** మెదక్ జిల్లా సదాశివపేటలో నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "అన్నం పెట్టినోళ్లకు ఓటేద్దామా.. సున్నం పూసినోళ్లకు ఓటేద్దామా?" అంటూ ప్రజలను ప్రశ్నించారు. రెండున్నరేళ్ల పాలనలో రేవంత్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీలేదని విమర్శించారు. భార్యకు బస్సు ఫ్రీ ఇచ్చి, భర్తకు డబుల్ టికెట్ ఇచ్చినట్టుగా ప్రజలను మోసం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రూ.4 వేల పెన్షన్లు ఇవ్వలేదని, ఒక్కొక్కరికీ రూ.52 వేల వరకు బకాయిలు ఉన్నాయని ఆరోపించారు. "అవ్వాతాతలు మీకు రావాల్సిన బకాయి రూ.52 వేలు అడగండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ హయాంలో సదాశివపేట, సంగారెడ్డిలో ఆస్పత్రులు, కొత్త బస్టాండ్, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి అభివృద్ధి పనులు జరిగాయని గుర్తుచేశారు. బిడ్డ పుడితే కేసీఆర్ కిట్ ద్వారా ఆర్థిక సాయం, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డల పెళ్లికి ఆర్థిక మద్దతు ఇచ్చామని తెలిపారు. రేవంత్ రెడ్డి "తులం బంగారం ఇస్తా" అన్న మాట అమలు చేశారా? ఒక్కరికైనా అందిందా? అని ప్రశ్నించారు. గొర్రె పిల్లల పథకం, చేప పిల్లల పథకం, కేసీఆర్ కిట్, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని విమర్శించారు. మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి బస్తీ దవాఖానాలు, వీధిలైట్లు, రోడ్లు, పార్కులు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి ఓట్లేసి గోస పడాలా? అని ప్రశ్నించారు. బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తే సదాశివపేటకు స్పెషల్ ప్యాకేజీ తీసుకొచ్చి అభివృద్ధి చేస్తామని హరీశ్ రావు హామీ ఇచ్చారు. చెత్త మాటలు వద్దు.. అభివృద్ధి కావాలంటూ ఓటుతోనే సమాధానం చెప్పాలని కోరారు. బీఆర్ ఎస్ అభ్యర్థులందరినీ గెలిపించాలని, ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.

## మోసాల కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి : మాజీ మంత్రి హరీష్ రావు

జహీరాబాద్, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్): మోసకారి కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, కాంగ్రెస్కు ఓటు వేస్తే మరింత మోసపోతామని బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. మాయ మాటలు చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేవుళ్ళ మీద ఒట్టేసి ఓట్లు దండుకుంటున్నారని ఆయన తెలిపారు. ఆదివారం జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 37 వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం కార్నర్ మీటింగ్ ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ తెచ్చిన కెసిఆర్ ను బూతు మాటలు తిట్టేందుకే సమయం సరిపోతుందని తెలిపారు. కెసిఆర్ తెచ్చిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారని విమర్శించారు. నమ్మి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, ఈ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేస్తే రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు, ఎన్నికల ఇంచార్జ్ దేవి ప్రసాద్, నామ రవి కిరణ్, అంజిమ్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నారాయణ పాల్గొన్నారు.





# కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టండి




- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి
- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఫిబ్రవరి 8, (సిరి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేసి.. కార్మిక వ్యతిరేక చట్టాలను తరిమికొట్టాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కార్మిక లోకానికి పిలుపు నిచ్చారు. ఆదివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధి లోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన సమ్మె సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముక గా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడి దారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం మని అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్‌లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బ తింటుందని, పెద్దసంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశ వ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయ స్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని..నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్ చెరు నియోజకవర్గంలో నూతన చట్టాలు కార్మికుల పాలిట అశని పాతంగా మారబోతున్నాయని అన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టబోతున్న సార్వత్రిక సమ్మెలో ప్రతీ కార్మికుడు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు శివ శంకర్ రావు, సీనియర్ కార్మిక నాయకులు నరేందర్, రవి, రావు, లక్ష్మారెడ్డి, సాంబశివరావు, అశోక్, ఖాజా మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# సింగీతం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసిన సర్పంచ్‌లు



**రాయికోడ్, ఫిబ్రవరి 08(సిరి న్యూస్):** రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో గత ఐదు రోజుల నుండి హజరత్ సుల్తానే అహిమాద్ షా తుర్కి రహమాత్ తులలే ఉర్సే శరీఫ్ ఉర్సు ఉత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా రాయికోడ్ మండలంలోని రాయికోడ్, మామిడి పల్లి, చెర్ల రాయిపల్లి గ్రామాల సర్పంచ్ లు రాధా తుకారాం, షబానా నాజ్ మహబూబ్ పటేల్, యువ నాయకులు సల్మాన్ ఖాన్ ఆదివారం దర్గా నూ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# మేడాలమ్మ తల్లి వార్షికోత్సవంలో భారీగా తరలివచ్చిన భక్తులు



**గుమ్మడిదల, ఫిబ్రవరి 8( సిరి న్యూస్)** దట్టమైన పచ్చని చెట్ల మధ్య శ్రీ మేడాలమ్మ తల్లి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గుమ్మడిదల మండల పరిధిలోని నల్లవల్లి అటవీ ప్రాంతంలో గల శ్రీ మేడాలమ్మ తల్లి 21 వార్షికోత్సవం సందర్భంగా ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవ కార్యక్రమాన్ని జరిపారు ఈ కార్యక్రమానికి భక్తులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా రాష్ట్ర రాజధాని నుండి అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు సంజీవరెడ్డి, చిమ్ముల మైపాల్ రెడ్డి, గోసుకొండ బాల్ రెడ్డి, నల్తూరి యాదగిరి పాల్గొన్నారు.

# హోరాహోరిగా కుస్తీ పోటీలు






**రాయికోడ్, ఫిబ్రవరి 08(సిరి న్యూస్):** రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీలు హోరాహోరిగా సాగాయి. గత ఐదు రోజుల నుండి హజరత్ సుల్తానే అహిమాద్ షా తుర్కి రహమాత్ తులలే ఉర్సే శరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం స్థానిక సర్పంచ్ కుస్నూర్ శ్రావణి నిరంజన్ నిర్వాహకులు ఆదివారం కుస్తీ పోటీలు నిర్వహించారు. కుస్తీ విజేతలకు కొబ్బరికాయలు మొదలుకొని, నగదు బహుమతి లు అందజేశారు. చివరి కుస్తీ విజేతకు 5 తులాల వెండి కడియాన్ని స్థానిక సర్పంచ్ శ్రావణి నిరంజన్, ఎస్సై చైతన్య కిరణ్ చేతుల మీదిగా బహుకరించారు. కుస్తీ పోటీలలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుండి మల్లాయోధులు పాల్గొన్నారు. కార్యక్రమం లో స్థానిక ఉప సర్పంచ్ మహేష్, ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకులు బస్వరాజ్ పాటిల్, మహబూబ్ పటేల్,రాజు, తుకారాం, మొగులయ్య, విష్ణు వర్ధన్ రెడ్డి, రాకేష్, నిర్వాహకులు ఎం.డి. గౌసోద్దీన్, నబీ, మక్సూద్ పటేల్, సాబెర్, కుద్దుస్, వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు హాజరయ్యారు.

# రామచంద్రారెడ్డి నగర్ కాలనీ నూతన కార్యవర్గం ఎన్నిక

**రామచంద్రపురం(సిరి న్యూస్ 08):** రామచంద్రాపురం డివిజన్ రామచంద్రారెడ్డి నగర్ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు వెన్నవరం మల్ల రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అధ్యక్షులు తమ కార్యవర్గ సభ్యులను ఏర్పాటు చేశారు. ఆదివారం స్థానిక రామచంద్రపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ మర్యాదపూర్వకంగా కలిసి తమ కార్యవర్గ సభ్యులను పరిచయం చెయ్యడం జరిగింది. జనరల్ సెక్రటరీ గా పి విశ్వనాథ్ రావు, హోనరాబుల్ ప్రెసిడెంట్ గా జగన్నాథ్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు గా పి శ్రీనివాస్ రెడ్డి, బి వీర రెడ్డి, జి మల్లా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా డి విష్ణువర్ధన్



రెడ్డి, జే విఠల్ రెడ్డి, బూరుగడ్డ రాకేష్ రాజ్, ట్రెజరర్ ఏ మహిపాల్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ గా వి సంతోష్ రెడ్డి, ఏ రాహుల్ రెడ్డి, టి రాజశేఖర్, జి సంజీవ రెడ్డి, జాయింట్ సెక్రటరీ గా పి రామకృష్ణ రెడ్డి, కె గోపాల కృష్ణ, కె శ్రీనివాస్, శ్యామ్ సుందర్, కల్చరల్ సెక్రెటర్యు పెంటయ్య, పి సురేందర్ రెడ్డి, డి పాండురంగ రెడ్డి, టి ఆంజనేయులు గౌడ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పి సురేందర్ రెడ్డి, ఏ రాజయ్య, పి జనార్ధన్ రెడ్డి, కె వీర స్వామి, పి అశోక్ రెడ్డి, పి శ్రీనివాస్ గౌడ్, ఎన్ శివరామ కృష్ణ, డిఆర్కె రెడ్డి. అలాగే అందరిని కార్పొరేటర్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి కార్పొరేటర్ పుష్ప నగేష్ ని సన్మానించారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పటిష్ట బందోబస్తు

- గొడవలకు పాల్పడితే నాన్ బెలబుల్ కేసులు నమోదు చేస్తాం
- ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాస రావు



**మెదక్ ఫిబ్రవరి 08(సిరిన్యూస్)** ఈ నెల 11వ తేదీన జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు తెలిపారు.మెదక్ జిల్లా పరిధిలోని మెదక్, రామాయంపేట్, తూప్రాన్, నర్సాపూర్ మున్సిపాలిటీలలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పోలీస్ నిఘాను మరింత బలోపేతం చేసినట్లు చెప్పారు.ప్రలోభాలకు లొంగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, అనవసర గొడవలకు పాల్పడితే నాన్‌బైలబుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.నాలుగు మున్సిపాలిటీ కేంద్రాల్లో సుమారు 600 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహణకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు.మొత్తం 75 వార్డులకు గాను 150 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి.అందులో 21 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రస్తుత ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు, గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు, రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి,సుమారు 1206 మందిపై ముందస్తుగా బైండోవర్ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.జిల్లాలో విస్తృత తనిఖీలు చేపట్టడం ద్వారా నేటి వరకు 2,69,000 రూపాయల నగదు, 40 కేసుల్లో సుమారు 5,23,250 రూపాయల విలువగల 557.44 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా రూ. 3,36,000 విలువగల 336 గ్రాముల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే రూ. 9,25,250 విలువగల ఫ్రీబీస్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం స్వాధీనం చేసిన వస్తువుల విలువ రూ. 20,54,660 గా ఉన్నట్లు తెలిపారు.ఎంసీసీ ఉల్లంఘించిన వ్యక్తులపై 6 కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సీసీ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు జిల్లా పోలీస్ శాఖ కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



- కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటుతో బుద్ధి చెప్పండి
- సునితా లక్ష్మారెడ్డి

## హామీలతో కాంగ్రెస్

# ప్రభుత్వం మోసం చేసింది

**నర్సాపూర్, ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా ఆదివారం పట్టణంలో 13,14 వార్డులలో టిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది బీఆర్ఎస్ అభ్యర్థుల అనసూయ అశోక్ గౌడ్ సరిత ఆంజనేయులు గౌడ్ , తరుపున ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో అభివృధి జరిగిందని మహిళకు ఆర్టీసీ బస్ డిపో, రూ.12 కోట్లతో వాటర్ ట్యాంకులు, చెరువు పునరుద్ధరణ, వెజ్ ఆండ్ నాన్ వెజ్ మార్కెట్, మున్సిపల్ భవనం, దోబిగాడ్, అర్బన్ పార్క్ అభివృధి సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, స్మశాన వాటికకు అభివృద్ధి పనులను చేపట్టామని గుర్తు చేశారు. నర్సాపూర్ డివిజన్ ఏర్పాటు చేశామని. అనసూయ అశోక్ గౌడ్ మాజీ మున్సిపల్ గా చేసిన అనుభవం ఉన్నది అభివృధి పనుల చాలా చేయించారు మంచి వ్యక్తి మీ కాలనీ సమస్యలు తీర్చుతారు మీ ఆ సమస్య వచ్చిన ముందు ఉండే నాయుడు కాలనీ డ్రైనేజీ వ్యవస్థ ఆ ఇతర సమస్యలను తన వంతు కృషి చేస్తానని అన్నారు ఇద్దరు అభ్యర్థులు అందరి అందుబాటులో ఉంటారు మీకు ఏ కష్టం వచ్చిన నేను ఉన్నాను అన్నారు గడిచిన రెండెండ్ల కాలంలో కాంగ్రేస్ ప్రభుత్వం నర్సాపూర్ మున్సిపాలిటీకి ఏమి చేయలేదు. బీజేపీ మున్సిపల్ అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలపై పన్నుల రూపంలో అధిక చార్జీలు వేశారు ఈ ఎన్నికల్లో బీజేపీ , కాంగ్రెస్ పార్టీలకు మీ ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని బారాస తరుపున నిలబడిన అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సంతోష్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు చంద్ర శేఖర్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 387వ వారం స్వచ్ఛభారత్



**తూప్రాన్ ఫిబ్రవరి 08 సిరి న్యూస్** తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఆదివారం రోజు 387వ వారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని 6 వ వార్డులోని జిల్లా పరిషత్ హై స్కూల్ పరిసర ప్రాంతాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు 2010-2011 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థులు స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొని శ్రమదానం చేశారు చెత్తాచెదారంతోపాటు పిచ్చి మొక్కలు ప్లాస్టిక్ ను తొలగించి శుభ్రపరిచారు ప్రతి ఆదివారం గ్రామంలో స్వచ్ఛభారత్ లో భాగంగా రెండు గంటలపాటు శ్రమదానం చేస్తున్నట్లు సర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్ తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఉప సర్పంచ్ స్వామి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు



**శివంపేట్ ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని సికిందలాపూర్ గ్రామ శివారులోని దట్టమైన అడవి ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు ధనుంజయ శర్మ మరియు పూజారి విద్యాకర్ చారి ఆధ్వర్యంలో ఆదివారం సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి కాకుండా హైదరాబాద్ నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శశిధర్, జూనియర్ సహాయకులు నరసింహారెడ్డి మరియు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన నరసింహ స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదల 2 వార్డుల్లో గెలుపు ఎవరిది?

- నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారం



**గుమ్మడిదల రూరల్ ఫిబ్రవరి 8 (సిరి న్యూస్ ):** గుమ్మడిదల మున్సిపాలిటీ కి జరుగుతున్న ఎన్నికలలో రెండవ వార్డులో గెలుపు ఎవరిది అన్న విధంగా ప్రచారం నెలకొన్నది. ప్రధానంగా పార్టీ నుండి సీటు ఆశించినప్పటికీ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తూ ప్రధాన పార్టీలని కంగుతినిపిస్తున్నారు ముఖ్యంగా రెండవ వార్డులో టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పోటాపోటీన ప్రచారం నిర్వహిస్తూ గెలుపు దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం నుండి సాయంత్రం వరకు ఓటర్లను చిరాకు తెప్పించే విధంగా ఒకరి తర్వాత ఒకరు మైకుల హోరు పాటు ప్రచారం సాగించడంతో ఓటు హక్కు వెయ్యాలని అభ్యర్థులు ఓటర్లను వేడుకుంటున్నారు. రెండవ వార్డులో ప్రధాన పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు సైతం దీటుగా ప్రచారాన్ని సాగిస్తూ గట్టి పోటీ ఇస్తున్నారు. చివరికి ఈ రెండవ వార్డులో ఐదు మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నప్పటికీ విజయం ఎవరిని వరిస్తుందో ఓటర్లు ఎవరికి పట్టం కడతారో వేచి చూద్దాం.







# కాంగ్రెస్ సర్కార్‌తో విసుగెత్తిన జనం

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి
- మెదక్ లో గులాబీ జోరు
- ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

**మెదక్ ప్రతినిధి:ఫిబ్రవరి 08(సిరి న్యూస్)** పోరాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ రావాలని జనం కోరుకుంటున్నారని మాజీ డిప్యూటీ స్పీకర్ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం .పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు.ఆదివారం మెదక్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18, 17, 16,19 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు టేకు శంకర్ బట్టి లలిత జగపతి, అవారి. రాజశేఖర్, గొల్ల బోయిన సునీల్ లకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. కాంగ్రెస్ పాలనతో విసుగెత్తిన జనం సారూ..కారు.. సర్కారే మళ్లీ రావాలని కోరుకుంటున్నారన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేశారని, బీఆర్ఎస్‌ను ఓడించి తప్పు చేశామని జనం భావిస్తున్నారన్నారు. అబద్ధాలకు బ్రాండ్ అం బాసిడర్‌గా కాంగ్రెస్ పార్టీ నిలిచిందని మహిళలకు రూ.2500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, ఆసరా పింఛన్లు, రూ.4వేలు, రైతు భరోసా రూ.15వేలు, కేసీఆర్ కిట్టు, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గొట్టారని మున్సిపల్ ఎన్నికల్లో ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తమ తీవ్ర అసహనం, అసంతృప్తి వ్యక్తం చేస్తూ మమ్మల్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మెదక్ మున్సిపాలిటీని అభివృద్ధి చేశానని వివరించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరును గ్రహించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు జనం సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ విషయాన్ని గ్రహించే ప్రజలపై వత్తిడి తెస్తూ, బెదిరిస్తున్నారన్నారు. ఈ ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ళ శశిధర్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, వార్డ్ ఇన్చార్జులు, పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



- బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లే
- పదేళ్లలో బిఆర్ఎస్ మెదక్ కు చేసిందేమి లేదు
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్

**మెదక్ ఫిబ్రవరి 08(సిరిన్యూస్)** అధికార కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మెదక్ పట్టణంలోని 6,11,27వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల తరుపన అయన ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదేళ్లు మెదక్ ను పాలించిన బిఆర్ఎస్ నేతలు ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని ప్రశ్నించారు.బిఆర్ఎస్ కు ఓటేస్తే మోరీలో వేసినట్లేనన్నారు.ప్రజా పాలన ప్రభుత్వానికి అన్ని ప్రాంతాలు సమానమని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో సిరిసిల్ల,సిద్దిపేట, గజ్వేల్ మినహా ఏ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయలేదన్నారు.బిఆర్ఎస్ పార్టీ చిల్లరగాళ్లకు టికెట్లు ఇచ్చిందని ఆరోపించారు.తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన ఏడుపాయల కు,ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మెదక్ చర్చికి సీఎం ను ఎప్పుడైనా తీసుకొచ్చారా అని ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యే కాగానే సీఎం రేవంత్ రెడ్డి ని మెదక్ కు తెచ్చి ఏడుపాయల అభివృద్ధి కి రూ 30కోట్లు, చర్చి అభివృద్ధి కి రూ 30కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు తెలిపారు. మెదక్ మున్సిపాలిటీ అభివృద్ధి నిమిత్తం ఇటీవల రూ 83కోట్లు వచ్చాయన్నారు.అధికారంలోకి వచ్చిన రెండేళ్ల లో మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి వందలాదికోట్లు కేటాయించినట్లు తెలిపారు.అభివృద్ధి ని కాంక్షించే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేలని కోరారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు హరిత నర్సింగ్ రావ్, నస్రీన్ బేగం, అయితారం లలిత పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాదర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్ చంద్రబోస్ రామస్వామి సంగ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ మోసాలకు తగిన గుణపాఠం చెప్పాలి

- మెదక్ నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డితిరుపతి రెడ్డి



**రామాయంపేట, ఫిబ్రవరి 8 ( సిరి న్యూస్)** కాంగ్రెస్ మోసాలకు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మెదక్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు నియోజకవర్గం ఇంచార్జ్ కంఠారెడ్డి తిరుపతి రెడ్డి అన్నారు. ఆదివారం రామాయంపేట మున్సిపాలిటీ లోని 1 వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి పాతూరి అనుపమా గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్నా ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విన్నవించారు. ఈ ప్రచారంలో రామయంపేట్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ మరెడ్డి రవీందర్ రెడ్డి గారు, మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ గారు, PACS చంద్రం గారు, కల్వకుంట సర్పంచ్ కొండల్ రెడ్డి గారు, వార్డ్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం



- మున్సిపాలిటీ ఎన్నికలలో గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తాం
- మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**గుమ్మడిదల రూలర్ ఫిబ్రవరి 8 (సిరి న్యూస్)** మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డు వార్డులో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు ఆదివారం గుమ్మడిదల మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారం నుండి గుమ్మడిదల వరకు రోడ్ షో కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం దోమడుగు బొంతపల్లి వీరన్నగూడెం గుమ్మడిదల 20 వార్డులలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరారు అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు రెండూ ఒకటేనని కేవలం నరేంద్ర మోదీ నాయకత్వంలోనే అభివృద్ధి సాధ్యమని రఘునందన్ రావు అన్నారు కాంగ్రెస్ పార్టీ నాయకుల వద్ద నగదు నిల్వలు అధికంగా ఉన్నాయని వారు డబ్బులు ఇస్తే



వద్దనకుండా తీసుకోవాలని కానీ ఓటు మాత్రం ధర్మం వైపు నిలబడే బిజెపికే వేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు మున్సిపాలిటీ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేస్తే మున్సిపాలిటీ అభివృద్ధికి కేంద్రం నుండి నిధులు తేవడంలో బిజెపి ముందుంటుందని స్థానిక సమస్యల పరిష్కారానికి బిజెపి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ వెంకటరమణ గుమ్మడిదల మండల్ ఇన్చార్జ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎడ్ల రమేష్ మండల్ అధ్యక్షుడు కావలి ఐలేష్ జిల్లా కార్యవర్గ సభ్యులు పలుగు గోవర్ధన్ రెడ్డి నర్సంపల్లి రాజిరెడ్డి రాఘవరెడ్డి రామ్ రెడ్డి సీనియర్ నాయకులు ముత్యాలు గౌడ్ తాళ్ల నరసింహ భాగయ్య మహేష్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టకు లక్ష విరాళం అందజేత



**టేక్మాల్ ఫిబ్రవరి 08:సిరి న్యూస్:** వేల్పుగొండ గ్రామంలో శ్రీ చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు యూత్ సభ్యులు గ్రామ సర్పంచ్ ను చత్రపతి శివాజీ విగ్రహానికి హార్దిక సాయం చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి మంచి మనసుతో తన వంతుగా సహాయం అందిస్తానని ఇచ్చిన మాట ప్రకారం ఆదివారం వేల్పుగొండ గ్రామ సర్పంచ్ నిరుడి దాస్ ఒక్క లక్ష రూపాయల విరాళాన్ని చత్రపతి శివాజీ నిర్మాణ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దాస్ మాట్లాడుతూ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు విరాళంగా ఇచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. నా గ్రామ అభివృధికి ముందుంటానని ప్రజల సంక్షేమమే తమ లక్ష్యమని గ్రామ అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ కు గ్రామ ప్రజలు చత్రపతి శివాజీ మహారాజ్ యూత్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎంపీ సుధాకర్, ఛత్రపతి శివాజి యూత్ అధ్యక్షులు జి ప్రవీణ్ కుమార్ పటేల్, సభ్యులు అబ్బని వెంకటట్, కలాలి నాగార్జున గౌడ్, బోయిని శ్రీకాంత్, ప్రణయ్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.